RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి79 పేజీలు 04 మంగళవారం02 సెప్టెంబర్2025





# ఇప్పుడు సిద్ధమా.....

## అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా?

మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా అని అడిగారు. అసెంబ్లీకి వస్తే కీలక అంశాలపై చర్చకు నేను సిద్ధం అని చంద్రబాబు ఛాలెంజ్ విసిరారు.సిద్ధం సిద్ధం అని నినాదాలు చేసిన వారికి సవాల్ విసురుతున్నా. వైసీపీని సూటిగా అడుగుతున్నా. అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా? అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో.. ఎవరిది అభివృద్ధో.. సంక్షేమం ఎవరు అందించగలరో చర్చకు నేను సిద్ధం. వైసీపీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధం. చర్చించడానికి వైసీపీ సిద్ధమా..?" అని చంద్రబాబు సవాల్ చేశారు.



# మహిళాభివృద్ధిలో రోల్ మోడల్‌గా తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి రూ.122 కోట్లు విడుదల చేశామని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని, ఆ మేరకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నదని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని భట్టి తెలిపారు

# సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి



మన సాక్షి గొంతుక డెస్క్ ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# 9 నుండి ఇంటర్ వరకు తెలంగాణలో చదివితేనే లోకల్

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ లోకల్ రిజర్వేషన్ కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తెలంగాణలో వరుసగా 9,10,11,12 తరగతులు చదివితేనే లోకల్ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పును ఇచ్చింది.క్రమంలో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో, తెలంగాణ లోకల్ రిజర్వేషన్ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది.వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానిక రిజర్వేషన్ వర్తిస్తుందన్న తెలంగాణ ప్రభుత్వ జీవో నెంబర్-33ని సుప్రీంకోర్టు సమర్థించింది.



# ఇద్దరు పిల్లలు నిబంధన ఎత్తివేయాలి..



మన సాక్షి గొంతుక డెస్క్ శాసనమండలిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి చేశారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయరాదనే నిబంధనను ఎత్తివేయాలని మల్లన్న డిమాండ్ చేశారు. సోమవారం మండలిలో మాట్లాడిన ఆయన.. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు మా బీసీలు, ఎస్సీలు, ఎస్టీల్లోని మరింత మందికి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

# హరీష్ రావు వెనుక సీఎం రేవంత్



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ కవితహాట్ టాపిక్‌గా మారారు. బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం నిర్మాణంలో హరీష్ రావుదే కీలక పాత్ర అని.. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు, మేఘా కృష్ణారెడ్డిల కక్కుర్తి వల్ల కేసీఆర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు. కాళేశ్వరం మీద సీబీఐ ఎంక్వయిరీ వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి తనకు కడుపు రగిలిపోతోందని మండిపడ్డారు. ఎవరో చేసిన తప్పులకు, అవినీతికి నా తండ్రి కేసీఆర్ చిక్కుల్లో పడ్డారని కీలక వ్యాఖ్యలు చేశారు.తాను ఇప్పుడు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ నేతలు మీడియా ముందుకు వచ్చి చిల్లర కామెంట్స్ చేస్తే ఊరుకోను. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే తోలు తీస్తా అని బీఆర్ఎస్ నేతలకు కవిత వార్నింగ్ ఇచ్చారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం02 సెప్టెంబర్2025

# జోరు వర్షంలోనూ ప్రజాసేవలో దొంత శ్రీనివాస్...



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 33వ డివిజన్ లోని పలు బస్తీ వాసులు గణనాధుల శోభాయాత్రకు అడ్డుగా ఉన్నా చెట్లను మట్టి కుప్పలను తొలగించాలని డివిజన్ ప్రజల విజ్ఞప్తి మేరకు పై సమస్యలను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తెలియజేసిన వెంటనే వారి సిబ్బంది (జెసిబి) మరియు ట్రాక్టర్ తో చెట్ల కొమ్మలను మరియు మట్టి కుప్పలు తొలగించ కార్యక్రమం చేపట్టడం జరిగింది....ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ:- మా డివిజన్ రేపు జరగబోయే గణనాధుల శోభాయాత్రకు ముందస్తు చర్యలో భాగంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్ఫూర్తితో గణనాధుల శోభాయాత్రకు ఇలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా చెట్ల కొమ్మలను మట్టి కుప్పలను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

# లైట్ మోటార్ వెహికల్ అధ్యక్ష ఎన్నికలు ఎన్నికైన మండల ముత్యాలు





మనసాక్షి గొంతుక ప్రతినిధి తిరుమలగిరి సాగర్ మామిడి ఏడుకొండలు అనుముల మండలంలోని హాలియా పట్టణంలో నూతనంగా లైట్ మోటార్ వెహికల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అధ్యక్షుడిని కూడా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా మండల ముత్యాల్ ని ఓనర్స్ మరియు డ్రైవర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల ముత్యాలు మాట్లాడుతూ డ్రైవర్స్ కం ఓనర్ ని ఉద్దేశించి ప్రతి ఒక్కరికి న్యాయబద్ధంగా తారతమ్యం భేదం లేకుండా నేను అందరికీ న్యాయం చేస్తానని నన్ను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని చెప్పాడు అదేవిధంగా వారి వాహనాలు నిలుపుకోవడానికి ఒక అడ్డా లేదు అడ్డా గురించే మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడగా వారు కూడా ఒక స్థలం కేటాయించారు ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటునని ఈ సందర్భంగా ఆయన చెప్పాడు ఇట్టి కార్యక్రమానికి డ్రైవర్స్ ఓనర్స్ పాల్గొన్నారు

# చెన్నూర్ ఎస్ బి ఐ బ్యాంకు లోని బంగారు ఆభరణాల చోరిని చేదించిన పోలీసులు



మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//కమిషనర్ ఏరియా.అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య 44మంది (ఇందులో ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు)చట్టం 10.00గంటల సమయంలో వికిపీ కుమార్ గుప్తా, రావల్ మేన్. ఎస్సీల స్నూర్ ఎస్సూర్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 401 ? బిపి?ఎహెఎ 05.17 బిఇటి0 బంగారం) విలువ రూ.11.61 కోట్లు, నగదు రూ. కోట్లు సద్వినియోగం చేయండి దొంగిలించబడ్డాయి. ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఫ్ పోలీస్, ఏ. భాస్కర్ డీసీపీ నుంచెర్యాల్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ధృతను ఎ. వెంకటేశ్వర్, ఏసీపీ జైపూర్ కు అప్పగించా గించారు. దర్యాప్తు అధికారి, ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి క్యాషియర్ వరిగి రవీందర్ లో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమా వాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది ప్రధాన నిందితుడు జీఎస్టీ రవీందర్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2004 ముందే నే బెట్టింగ్ నూ 411 లక్షలు పోగా కన్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోపాస్ వెల్ సోర్సింగ్ ఉద్యోగ ఉద్యోరుల వంటివి కి మోసానికి పాల్పడ్డారు బ్యాంక్ కరెస్ట్ వెస్ట్ యొక్క తాళం మేనేజర్ క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. మేనేజర్ చెన్నపురెడ్డి మనోహర్ తన తాపాన్ని క్యాషియకు ఇచ్చినాడు దాన్ని ఉపయోగించుకుని వరిగి రవీందర్, క్యాషియర్ మేనేజర్, విజాపోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం, నగరు దొంగిలించేందుడు పథకం తరించాడు. అక్టోబర్ 2024 నుండి గోల్డ్ బోస్ వెస్ట్ నుండి బంగారం తీసి స్నేహితులు - కొంగోంది. వీటిల్స్ మేనేజర్, ఎన్నిఎప్పి (మంచిర్యాల్న్), కోటాటి రాజశేఖర్ కస్టమిక్ డిజేషన్ మేనేజర్ ఎప్పు (ముంచిర్మాణ), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, ఎస్న్నిఎన్ని మంచిక్యాబ్న అప్పగించేవాడు. వీరు బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కుపెనీలలో లోకట్టు పెట్టి, డబ్బును కమ ఖాతాల్లో ఆమె చేసి కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తానిపై క్యాషియర్ రవీదకి చేసేటరు ఇప్పటి వరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ రెండింగ్ కంపెనీలలో (పప్పు, బండిల్ మనీ, ముకూబ్ ఫైనాన్స్ లిమిటెడ్. గోదావరి ఆర్సన్, నూ అప్పురం, ముయాట్ ఫిస్ కార్పొరేషన్ ముతూబ్ . మీనీ 44 మంది క్షపై 143 గోల్డ్ బోన్లు తీసుకున్నారు క్యాటర్ మరిగి రండర్ నేట్రున్న తన భార్య మరిది స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ రోడ్డు 4వ మంజూరు చేసి బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు (అంటే 1.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు) విక్స్ డ్రా చేసుకున్నాడు. అంటే వాస్తవనష్టం21 బంగారం విలువ అలాగే క్యాషియర్ రవీందర్. వెటీఎంలలో నగదు రీఫిల్ చేసే మాయలో కూడా గబ్బు అంచేవాడు. చర్యాప్తు అధికార అప్పటివరకు 3 బ్యాంకు అధికారులు, వారికి రడిన 11 మందితో కలిసి మొత్తం 44 నిందితులను అరెస్టు చేశారు.

# కాళేశ్వరం మీద బురద చల్లేందుకు రాజకీయ కక్ష




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజురాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది మాజీ జడ్పీకో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా మాట్లాడుతూ : కాళేశ్వరం మీద బురద చల్లేందుకు, రాజకీయ కక్ష తీర్చుకునేందుకు కాంగ్రెస్ విఫలయత్నం చేసింది. సబ్జెక్ట్ లేదు.. సంగతి లేదు.. ప్రిపరేషన్ అంతకన్నా లేదు.కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ అబద్ధాలు మాట్లాడి అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప వాళ్ళు చేసేది ఏమీ లేదుయూరియా మహాప్రభో..గ్రామాల్లో తీరని ఎరువుల కొరతగంటల తరబడి క్యూలోనే రైతుల పడిగాపులుప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలుఇదేం రాజ్యమంటూ అన్నదాతల మండిపాటుయూరియా దొరక్క అన్నదాతలకు వెతలు తప్పడం లేదు. జిల్లాల్లో రోజురోజుకూ కొరత పెరిగిపోతుండటంతో ఆందోళనలు తీవ్రమవుతు న్నాయి. యూరియా ఇప్పించండి మహాప్రభో.. అంటూ రైతన్నలో రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. అధికారులను నిలదీస్తున్నారు. ఇదేమి రాజ్యమంటూ మండిపడుతున్నారు. 20 రోజులైనా సరిపడా యూరియా తెప్పించడంలో విఫలమైం దంటూ నిలదీస్తున్నారు. తమ వద్దకు వచ్చిన ప్రతిపక్ష పార్టీల నేతలకు గోడు చెప్పుకొని కన్నీటి పర్యంతమవుతున్నారు. నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, బస్తా యూరియా కోసం ఇలా గంటల తరబడి క్యూలు కట్టే రోజులు మళ్లీ వస్తాయని అనుకోలేదని వాపోతున్నారు. ప్రజలు త్వరలోనే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్ పాల్గొన్నారు

# రైతులకు యూరియా పంపేది కేంద్రమే : ఎర్రోళ్ల జగన్

## కాంగ్రెస్‌పై విమర్శలు చేసి తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



షాద్‌నగర్, సెప్టెంబర్ 1(మన సాక్షి గొంతుక)రైతులకు యూరియా సరఫరా బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడం తగదని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ హెచ్చరించారు."బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వయంగా మీడియా ముందే యూరియా సరఫరా కేంద్రం నుంచే జరుగుతుందని చెబుతున్నారు. అలాంటప్పుడు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని ఎర్రోళ్ల జగన్ మండిపడ్డారు.రైతులకు ఎరువులు ఎలా సరఫరా అవుతాయో, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. "వాస్తవాలు తెలియకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దురుద్దేశమే" అని ఆయన స్పష్టం చేశారు.కెసిఆర్ పాలనలో రైతులు ఎరువుల కోసం ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసిన ఆయన "ఆ రోజుల్లో ఉదయం ఆరు గంటల నుంచే ఎర్రటెండలో చెప్పులు, టవాలు పెట్టి రైతులు లైన్లలో నిలబడి యూరియా కోసం అలమటించారు. ఆ గోసను మరిచిపోయి నేడు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం దారుణం" అన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి, యూరియా వంటి ఎరువులు సమయానికి అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు. "రైతుల కష్టాలు తగ్గించి, వారిని రక్షించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు లక్ష్యం" అని ఆయన పునరుద్ఘాటించారు.




# ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని, ఎన్టీఆర్ నగర్ నీట మునిగిన ఇండ్ల వరద బాధితులకు నష్టం పరిహారం, వరదతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని మరియు సింగరేణి ప్రాతంలో శాశ్వత నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత,బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ముందుగా మంచిర్యాల ఐబీ చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాద యాత్రగా వెళ్ళిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వరద బాధితులతో కలిసి ధర్నా చేపట్టడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,వరద బాధితులకు నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.



## ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని నియమించాలని వినతి

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని వెంటనే నియమించాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## గణనాథుని పూజ



### అన్నదానం చేసిన కుక్కల బాలు ముదిరాజ్

మన సాక్షి గొంతుక:శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామపంచాయతీ సమీపంలో శివాజీ యూత్ క్లబ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తి స్ఫూర్తిగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో గణనాథుని పూజ నిర్వహించి, అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. దైవసన్నిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ 'దానాలలో అన్నదానం మిన్న. భక్తులకు అన్నప్రసాదం పంచడం నాకు అపారమైన సంతృప్తి ఇచ్చింది. దైవ సేవగా చేసిన ఈ సత్కార్యం ఎప్పటికీ నిలిచి ఉంటుంది" అని అన్నారు. గ్రామ యువత, శివాజీ యూత్ క్లబ్ సభ్యులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం
## పలికిన డా. పేట భాస్కర్

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 01 : కోరుట్ల పట్టణం లోని జివిస్ గార్డెన్ లో జరిగిన వికలాంగులు, చేయుత పెన్షన్ దారుల కోరుట్ల నియోజకవర్గ సమావేశానికి పద్మశ్రీ అవార్డు పొంది మొదటి సారి కోరుట్లకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ అదినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ వికలాంగులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. సోమవారం కోరుట్ల జివిస్ గార్డెన్ లో జరిగిన ఇట్టి కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళ హక్కుల సాధనకై సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయవంతం కై కృషి చేయాలని కోరారు. ఇట్టి సన్నాహక సభలో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఇట్టి కార్యక్రమంలో భారీ ఎత్తున వికలాంగులు, మహిళలు పాల్గొన్నారు.

## మన సాక్షి గొంతుక కథనానికి స్పందన..



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 01 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి

(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా లక్ష్మిపూర్ ఎక్స్ రోడ్ చిన్న గట్టు మూల మలుపు వద్ద ప్రమాదకరపు మూలమలుపులు ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు అనే శీర్షిక ద్వారా మనసాక్షి గొంతుక దినపత్రికలో గత నెల 24వ తేదీన వార్త ప్రచురితం కాగా సోమవారం అధికారులు స్పందించి ఇరువైపుల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను జేసిబి సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా బాటసారులు మాట్లాడుతూ... ఏపుగా పెరిగిన చెట్లను తొలగించడనికి కృషి చేసిన "మనసాక్షి గొంతుక " దినపత్రిక యాజమాన్యానికి స్థానిక అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## విఘ్నేశ్వరుడి దీవెనలతోనే విజయాలు సాధ్యం

కొత్తూరు, సెప్టెంబర్ 01 (మన సాక్షి గొంతుక):వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఐక్యత%-%భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తండాలో ప్రతిష్టించిన పలు వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ'ఏకదంతుడి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి. ఎలాంటి విఘ్నాలు లేకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలి. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, సౌభ్రాతృత్వంతో సాగాలని" ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జరుపుల సంతోష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 1 చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకి ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందినటువంటి ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో డ్రెస్సులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు లతంబర్రావు గ్రామాలలో ఇటువంటి సేవ భావం కలిగి ఉండాలని యూత్ తెలియజేశాడుఇట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బెదరమైన అంజి బెదరమైన సాయి కుమార్. బెదరమైన రజినీకాంత్ బెదరమైన. దుర్గాప్రసాద్ బెదరమైన స్వామి మంగలి సాయికుమార్ దారమైన దేవరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు




### వన మహోత్సవం కార్యక్రమం భాగంగా ఈత
## మొక్కలు నాటిన గౌడ సంఘం



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 1 చేగుంట మండలం వడియారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వడియారం గౌడ సంఘం ఆధ్వర్యంలో2000 ఈత మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌడ సంఘ సభ్యుడు మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి అండదండలతో ఎక్స్ఛేంజ్ సూపర్డెంట్ ఆఫ్ మెదక్, రామంపేట ఎస్సై, సిబ్బంది, చేగుంట ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై సహకారంతో మా వడియారం గ్రామంలో 2000 ఈత మొక్కలను ప్రభుత్వ అనుమతితో నాటడం జరిగింది . ఈ మొక్కలను మేము సక్రమంగా కాపాడుకుంటూ అటు ప్రభుత్వానికి ఎక్స్ఛేంజ్ శాఖకు, ప్రజలకు కూడా రేపు ముందు ముందు అన్ని విధాల పానీయాలు మంచి స్వచ్ఛమైన కల్లు ఇస్తామని తెలియజేస్తున్నాము. అన్నారు. రామయంపేట ఎక్సేంజ్ ఎస్సై మాట్లాడుతూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత గౌడ సంఘం తీసుకోవాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన కల్లు అందించవలసిన బాధ్యత గౌడ సంఘానికి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్స్ఛేంజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ, హరీష్, ఎక్స్ఛేంజ్ సిబ్బంది, వడియారం పంచాయతీ సెక్రెటరీ విజయపాల్ రెడ్డి, ఏపీవో శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ మాచర్ల, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య, గౌడ సంఘ ప్రెసిడెంట్ యాద గౌడ్, అంకన్న గారి వెంకట గౌడ్, తీగల రామస్వామి గౌడ్, గిరి గౌడ్, సత్యనారాయణ గౌడ్, వెంకట గౌడ్, యాద గౌడ్, రాజు గౌడ్, గౌడ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగినది



## సిపిఎస్ రద్దు కై హైదరాబాద్ కు తరలిన తపస్ నాయకులు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 1 టీజీ ఈ జెఎసి ఆధ్వర్యంలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఒపీఎస్ విధానాన్ని అమలు చేయాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పాత పెన్షన్ విధాన సాధనకై ఆత్మగౌరవ సభకు హాజరైన మెదక్ జిల్లా తపస్ నాయకులు. తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానం రద్దుచేసి ఒపీఎస్ విధానం అమలు చేస్తామని వాగ్దానం చేశారని, వారి హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిములు, ప్రసాద్ రెడ్డి, తిరుపతి, పోచయ్య, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, స్వామి, సిద్దు,నరేందర్, తులసి రామ్,రమేష్, సంతోష్, సత్యనారాయణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## 42% బీసీ రిజర్వేషన్లకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు ఇస్తోంది.
## వెంటనే చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది.



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1, విజయ భాస్కర్అయితే.. బీసీలకు 42% రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఆడుతున్న డ్రామాలను బీఎస్పీ ఖండిస్తోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఈ డ్రామా నడుస్తోంది తప్పితే.. చట్టం రావడం లేదు. బీసీలు ఇక్కడో విషయం గమనించాలి. ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా అగ్రకులాలకు 70% టికెట్లు ఇస్తున్నప్పుడు.. బీసీలకు టికెట్లు ఇవ్వడానికి మాత్రం ఎందుకు చట్టం కావాలంటున్నారు? బీసీల పట్ల సవతి తల్లి ఇక్కడే అర్థం అవుతోంది. 1984 నుంచే బీసీలకు 50% టికెట్లు ఇస్తోంది బహుజన్ సమాజ్ పార్టీ. అది కూడా ఎలాంటి చట్టం అవసరం లేకుండా. దేశంలో ఒక్క బీఎస్పీ మాత్రమే సర్పంచ్ నుంచి లోక్‌సభ వరకు బీసీలకు 50% టికెట్లు ఇచ్చి, వారిని చట్టసభలకు పంపిస్తోంది. ముస్లిం సమాజానికి వారి జనాభా ప్రకారం టికెట్లు ఇస్తోంది. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అన్న నినాదంతో బీఎస్పీ ఏర్పడింది. అందుకు అనుగుణంగా పని చేస్తోంది. మిగతా పార్టీలు బీఎస్పీని కాపీ కొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ బీసీలు, ముస్లింలు ముందుకు వచ్చి తమకు సమాన స్థాయిలో నిలబడతామంటే అగ్రకుల పార్టీల మనసు అంగీకరించడం లేదు. అందుకే బీసీ రిజర్వేషన్లు చర్చ దాటడం లేదు. చట్టం కావడం లేదు. రాజ్యాంగ సభలో బాబాసాహేబ్ అంబేద్కర్ ఒక మాట చెప్పారు. పాలకుడి ఉద్దేశం చెడుగా ఉంటే మంచి రాజ్యాంగం కూడా చెడు రాజ్యాంగం అవుతుందన్నారు



## గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు
### నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 01:కోరుట్ల పట్టణ భీముని దుబ్బ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా భీముని దుబ్బా యూత్ సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు ఏంబేరీ నాగభూషణం రమేష్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం02 సెప్టెంబర్2025



### గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి మరియు

# అన్న ప్రసాదం ఏర్పాటు

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 విజయ భాస్కర్16వ,వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు ముదిరాజ్ గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) తో పాటు స్వామి నాయుడు, నెంబర్ నరసింహ, ప్రకాష్, సత్యన్న, చిన్న నరసింహులు తోపాటు గణనాథుని దర్శించుకోవడం జరిగింది ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో సుంకులమ్మ మెట్టు దగ్గర పాల నరేష్ %ఽ% రంగన్న యూత్ అధర్వంలో ఏర్పాటు చేసిన గణనాధునికి పూజ కార్యక్రమానికి 16వ,వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు ముదిరాజ్ మరియు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. అలాగే వారికి ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాని ప్రారంభించడం జరిగింది.




### " ప్రజా దండోర " న్యూస్ లోగో ప్రారంభించిన

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 01: సమాభివృద్ధే లక్ష్యంగా ప్రయోజనకరమైన అసమానతలు లేని సమాజం వైపు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలబడే సామాన్య ప్రజల గుండె చప్పుడుగా డాక్టర్ పేట భాస్కర్ సారధ్యంలో రానున్న ప్రజా దండోర న్యూస్ తెలుగు దిన పత్రిక లోగో ను సామాజిక ఉద్యమాలకు అగ్రజుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా ఆవిష్కరించారు.సోమవారం కోరుట్ల జిఎస్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ ప్రజా దండోర ప్రతినిధులు పేట భాస్కర్, టైగర్ అలీ నవాబ్ లతో కలిసి లోగో ఆవిష్కరించిన అనంతరం కృష్ణ మాదిగ మాట్లాడుతూ విద్యా వైద్యం ఉద్యోగం వ్యవసాయం కళల రంగాల్లో అనగారిన ప్రజలకు అండగా ప్రజల పక్షాన నిలబడి ఈ పత్రిక కొనసాగాలని ప్రజా దండోర టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.



### బ్రహ్మసూత్ర మరకత శివాలయం వెళ్లే భక్తులకు

# అలర్ట్..7న ఆలయం మూసివేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఈ నెల 7న శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. చంద్రగ్రహణం నేపథ్యంలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 8న ఉదయం 5 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేస్తామని పేర్కొన్నారు. చంద్రగ్రహణం 7న రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై.. వేకువ జామున 1.26గంటల వరకు ముగుస్తుందని చెప్పారు. గ్రహణం కారణంగా స్వామివారి స్పర్శ దర్శనాలు పూర్తిగా నిలిపివేసినట్లు తెలిపారు.

# కెసిఆర్ ను ముట్టుకుంటే అగ్నిగుండమే...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే అవుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని,బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని, ఇది కేసీఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదని,సీబీఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని, నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని,దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని,ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ,బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, ఏ ఏజెన్సీకి ఇచ్చినా, భయపడేది లేదని,కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని,బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్తేమీ కాదని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన, త్యాగాలైనా చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి ,ఈదులకంటి ప్రతాపరెడ్డి, కృష్ణంరాజు, దూడల కనకయ్య గౌడ్, సిద్ధిరాం రెడ్డి, మూసిని రాజు, శివకుమార్ గౌడ్, ఉమ్మెత్తుల మల్లారెడ్డి, కొప్పరపు సిద్ధారెడ్డి, వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి, గంధమల నరేందర్, హరి ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ ఆదేశం



రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 1 (మన సాక్షి గొంతుక:ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమవేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా వచ్చిన సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలి. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి" అని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 92 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు %-% 53, ఇతర శాఖలకు %-% 39 పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు.హాస్టల్స్%-%పాఠశాలల్లో పరిశుభ్రతపై దృష్టితరువాత జిల్లా అధికారులతో మాట్లాడుతూ కలెక్టర్ విద్యార్థులకు అందించే ఆహారం వండే వంటగదులు తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉంచాలని,నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని,అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.అలాగే, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని స్పష్టం చేశారు. రాబోయే గణేష్ నిమజ్జనం (సెప్టెంబర్ 6) సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేసి ఎలాంటి అపరిశుద్ధ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీత, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ వల్లాల నవీన్ యాదవ్ కు ఇవ్వాలి:

# రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్1 తెలంగాణా రాష్ట్రంలో రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ వల్లాల నవీన్ యాదవ్ కు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు,సోమవారం భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదదించినందుకు బీసీ యాదవ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బిసి సంఘ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లును ఏకగ్రీవంగా మోదించినందుకు అశోక్ యాదవ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,గత కొన్నినెలల క్రితం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అకాల మరణించిందడంతో, ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికల స్థానంలో స్థానం ఏర్పడింది, కాబట్టి ఈఉప ఎన్నికల్లో యాదవ కులానికి చెందిన(బిసి)వల్లాల నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అశోక్ యాదవ్ కోరారు నవీన్ యాదవ్ గతంలో ఎం.ఐ.ఎం.వాటితో ఒకసారి మరొకసారి ఇండిపెండెంట్ గా ఎమ్మెల్యేగా పోటీ చేసి మెరుగైన ఓట్లతో ప్రతిపక్ష నాయకులకు చెమటలు పట్టించిన నాయకుడు, నవీన్ యాదవ్ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మధ్యలో వారి సమస్యలను తీరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక వెన్నంటిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల బాగోగులు ఆయనకి ఒక్క లక్ష్యంగా భావిస్తున్నారు, ఈ సందర్భంగా, ఎక్కడున్నావ్ ఉప ఎన్నికల్లో వల్లాల నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా యొక్క విజ్ఞప్తి చేస్తూ యాదవులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్రంలో 30 లక్షలు మంది ఉన్న జనాభా యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ నవీన్ యాదవ్ కు ఇవ్వాలన్నారు, ఆ నియోజకవర్గంలో వారిని భారీ మెజారిటీతో గెలిపించుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తూ గొల్ల కురుమలు బీసీ సంఘ ఇతర నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంఘాలను ఏకమై అధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండె మలేష్ యాదవ్,అక్కడ మధుకర్ యాదవ్,కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్లన్న యాదవ్,సల్పాల సంతోష్ యాదవ్,కేశవేణి సత్యనారాయణ యాదవ్, గాదె తిరుపతి యాదవ్,చవ్వ శివా యాదవ్,మండల యూత్ నాయకులు బోయిని శ్రీనివాస్ యాదవ్,దేగ అశోక్ యాదవ్, సతీష్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేవూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... దొమ్మటి

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 1 హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల నియోజవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలబోకి అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం ఉమ్మడి సాంబయ్య మాట్లాడుతూ..మాట్లాడుతూ నవతరానికి ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్న రాజకీయ గురువుగా ఎంతమంది యువకులను రాజకీయ నాయకులుగా ఏర్పర్చిన నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.భవిష్యత్తులో మీ నాయకత్వంలో పరకాల మరింత అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



## శంకర్‌పల్లి విఠలేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం గ్రాండ్ సక్సెస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపానగల విఠలేశ్వర ఆలయంలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు గణపతికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదాతలను స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారు మాట్లాడుతూ భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, గణపతి దయతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖంగా ఉండాలని, స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో జూలకంటి రామ్ రెడ్డి, గుండ సూర్యం, దారం పెంటయ్య, సత్యనారాయణ, దారం మాణిక్ ప్రభు, ఉప్పు నర్సింలు, దిడిగే సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ఘనమైన పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎనిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి జనరల్ సెక్రటరీ మంకాల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలన్నారు. అదేవిధంగా వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు ఆయురారోగ్యాలతో, గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వినాయకుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం హనుమంత్, సురేష్, బన్నీ, బాలరాజ్, మహేష్ ,శివ, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అవార్డు అందుకున్న యక్షగాన కళాకారుడు మద్దెల సత్యనారాయణ




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన జానపద జాతర ముగింపు వేడుకలలో రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చెంచు లింగయ్య చేతులు మీదుగా సోమవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని తాటిపర్తి గ్రానికి చెందిన యక్షగాన కళాకారుడు మధ్యల సత్యనారాయణ ను రవీంద్రభారతిలో శాలువాతో సత్కరించి అవార్డ్ ను అందజేశారు

## స్థానిక సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, సీపీఎం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిడమానూరు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి 31 వరకు గ్రామాలలో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించామని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, ప్రత్యేక అధికారుల పాలనలో మురికి కాలు కూడా శుభ్రం చేయడానికి నిధులు లేవు అంటున్నారని, కొద్దిపాటి వర్షానికి బజార్లు అన్ని బురద మయమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీని ద్వారా దుర్వాసన వచ్చి దోమలకు నిలయంగా మారాయి అని డ్రైనేజీ కూడికలు తీసి అవసరమైనచోట కొత్త డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు బారిన ప్రజలు పడకుండా కాపాడాలని, గ్రామాలలో దోమల మందులు పిచికారి చేయాలని వారన్నారు. గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, ఇంటి స్థలాలు లేక సొంత ఇంటి కోసం అనేకమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. గ్రామాలలో పేదల కోసం గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయకుండా ఉన్న స్థలాలను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేసి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లను 4000 రూపాయలు పెంచే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజా రవాణా లను సౌకర్యవంతం చేయాలని, వర్షాలకు కొట్టుకుపోయిన బ్రిడ్జిలను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కారం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిమండల కమిటీ సభ్యులు, నల్లబోతు సోమయ్య మలికంటి చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజు, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, వెంపటి మహేష్, ఫాలోజు సుదర్శన్, పరిపూర్ణ చారి, షేక్ లాల్ మహ్మద్, రాం మల్లయ్య,కొండేటి వెంకటయ్య, ఇరుగంటి శ్రీను, ఇంజమూరి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఛాయిస్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగ రావు,కృష్ణారావు

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 01:కోరుట్ల పట్టణ డైమండ్ చౌరస్తా దగ్గర ఛాయిస్ షాపింగ్ మాల్ ని సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు జువ్వాడి బ్రదర్స్ ని శాలువాలతో సన్మానించారు.అనంతరం జువ్వాడి నర్సింగ రావు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులకు స్వీట్ లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు , కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రోడ్ ఎక్కిన రైతన్నలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజురాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం స్థానిక ఐకెపి కార్యాలయానికి వెళ్ళగా అక్కడ యూరియా లేదని సంబంధిత అధికారులు చెప్పడంతో ఉదయము నుంచి వేచి ఉన్న రైతులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అయిన రాజీవ్ చౌక్ వద్దకు చేరుకొని రాస్తారోకో చేశారు. వీరికి మద్దతుగా మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి యూరియా కోసం నినాదాలు చేస్తూ సంబంధిత అధికారులు యూరియా కొరతకు గల కారణాలను చెప్పాలని రైతులకు వెంటనే యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇటువంటి పరిస్థితులు చోటు చేసుకోలేదని రైతులు ఎరువుల కోసం ఈ విధంగా ఏనాడు ఇబ్బంది పడలేదని అన్నారు.గత ప్రభుత్వాలు సొసైటీ ద్వారా రైతులకు యూరియా అందించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకున్నారని వెంటనే ఈ మహిళా సంఘాలకు అప్పగించిన యూరియా పంపిణీ బాధ్యతను విరమించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులను చాలా ఇబ్బంది పెడుతున్నారని పండించిన పంటను ఐకెపి సంఘాల ద్వారా కొనుగోలు చేస్తూ రెండు మూడు నెలలు దాటిన డబ్బులు పడకుండా ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ఈ యూరియా కొరతతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన యూరియా బస్తాలను వెంటనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎద్దండి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎరువులపరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని వారికి సకాలంలో ఎరువులు అందించిన రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ముఖ్యంగా రైతుల వరి పంటకు కావలసిన యూరియా బస్తాలను సకాలంలో పంపిణీ చేయలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి యూరియా తెప్పించి రైతులకు పంపిణీ చేసి వారి అవసరాన్ని తీర్చాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై చిందమ్ గణేష్, తాసిల్దార్ సురేష్ లు రైతులను యూరియా కొరత వల్ల ఇబ్బంది జరుగుతున్న విషయం వాస్తవమేనని, పై అధికారులకు ఈ సమస్యను వెలుబుచ్చి పరిష్కారం అయ్యేటట్లు చేస్తానని చెప్పి రైతులను రాస్తారోకో విరమింప చేశారు.



## రవాణా శాఖ మంత్రి ని కలిసిన తెలంగాణ డ్రైవింగ్

# స్కూల్ జేపీసీ సభ్యులు

రవాణా శాఖలో సారధి పోర్టల్ సమస్యలపై వినతి పత్రం అందజేత

మేడిపల్లి /మన సాక్షి గొంతుక రవాణా శాఖలో కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన, సారథి పోర్టల్ లో తలెత్తుతున్నటువంటి సమస్యలను, ప్రభుత్వాన్నికి జరిగినష్టాన్ని,వాహన చోదకులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ జేఏసీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ర వాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ వాహన సారధి పోర్టల్ ఎదుర్కొన్న సమస్యను తక్షణమే నివృత్తి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిరంతరం తెలుసుకుంటూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సామ శ్రీకాంత్ రెడ్డి, ట్రెజరర్ కొండ కింది సురేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు అమానుషం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేశారు. చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాని భగ్నం చేయాలని సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ బుగ్గ రాములు, అంగన్వాడీ టీచర్ బాలమని, ఆశ వర్కర్లు భాగ్యలక్ష్మి, విజయ, ఫరీదా బేగం భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



# స్థానిక ఎన్నికలో బహుజన సమాజ్ పార్టీ సిద్ధం

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం బి యస్ పి రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ సమీక్ష సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు రావులపాటి రవిశంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడి రాజు హాజరై మహనీయుల చిత్రపటానికి పూలమాల వేసి స్థానిక ఎన్నికలో బహుజన సమాజ్ పార్టీ అన్ని స్థానలో పోటీకి సిద్ధంగా ఉండాలని తెలియజేస్తూ,బహుజనులకి %దీన్రా% పార్టీ ద్వారా మాత్రమే విముక్తి జరుగుతుంది,కావున బహుజనులు అందరు బి యస్ పి పార్టీలోకి రావాలని ఆహ్వానించడం జరిగింది. తదనంతరం డా,, జాడి రాజు రాష్ట్ర కార్యదర్శిగా ఎనికైన సందర్భంగా నాగార్జున సాగర్ నియోజక వర్గ కమిటి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జీలు శేఖర్,సోయల్ నియోజక వర్గ అధ్యక్షులు శివ, సైదులు,కిరణ్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రుల గణపతి మండపం భక్తుల సాయం తోటి అన్న ప్రసాదం

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని //ఎల్కలపల్లి గేటు కాలనీ వినాయక మండపం దగ్గర సోమవారం ఉదయం పూజ.మరియు పూజా కార్యక్రమంలో ప్రతిరోజు యధావిధిగా పూజా పూజారి అశోక్ శర్మ.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్న భక్తులు సాయంతోటి సోమవారం రోజు అన్నదాన కార్యక్రమం భక్తులు దాతలు ఎంతో సంతోషంగా అన్నదానంలో పాల్గొని సహాయ సహకారాలు అందించి అన్నదానంలో పాల్గొన్న (ఎన్ టి పి సి) సీఐ ప్రవీణ్ కుమార్ మరియు గణపతి మండపం సభ్యులు మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో సంతోషంగా మరియువిగ్రదాత పుట్ట అంజలి అడ్వకేట్. అన్నదానానికి సహకరించిన వస్తురూపే ధన రూపే వారికి వినాయక మండపం ఈ కార్యక్రమంలో పాల్గొన్న. చిలగాని రవీందర్ మేకల రామస్వామి పుట్ట కనకయ్య కొయ్యడ సధాకర్ గౌడ్. పొన్నం రాజన్న గౌడ్. బయ్యపు ప్రభంజన్ రెడ్డి. రాజేశ్వరరావు. బొట్ల పోచం సత్యనారాయణ భక్తులందరికీ.హృదయపూర్వక కృతజ్ఞతలు

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో

# కార్యాలయం ముందు ధర్నా




సెప్టెంబర్ 1 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల పరిధిలో పలు గ్రామాలలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామాలలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,ఆత్మకూరు తహిశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహిశీల్దార్ లావణ్య కు సిపిఎం పార్టీ ఆత్మకూర్ ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా కూరుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు దెబ్బతిన్నాయని,అనేక మంది ఇండ్లు కూలి నిరాశ్రయులు అయ్యారని, ఇప్పటికి శిదిలావస్థకు చేరిన ఇండ్లలో పేదలు నివాసిస్తున్నారని అన్నారు, ప్రభుత్వం తక్షణమే దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయించి,ఇండ్లు కూలి నిరాశ్రాయులైన,శిదిలావస్థకు చేరిన ఇండ్లలో నివసిస్తున్న ఇండ్లు లేని పేదలను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని కోరారు,గ్రామాలలో పాలన లేక పారిశుధ్యం అస్థవ్యాస్తంగా ఉందని,ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా గ్రామాలలో హెల్త్ క్యాప్ లు నిర్వహించడంతో పాటు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు,భూనాది గాని కాలువ పూర్తి చేసి గోదావరి నీళ్లు అందించాలి, ఆత్మకూరు నుండి మొరిపిరాల మధ్య ల ఉన్న వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి,కూరేళ్ల రాఘవాపురం మధ్యలో ఉన్న వాగుపై నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి, అర్హులందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇంటి స్థలం ఇండ్లు గృహజ్యోతి ఆత్మీయ భరోసా బీమా కల్పించాలి,రాజీవ యువ వికాస పథకం అర్హులందరికీ ఇవ్వాలి,50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్లు ఇవ్వాలిచేయాలి ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,వి గోపాల్ రెడ్డి, నాయిని రామిరెడ్డి,మరిపెల్లి మల్లయ్య,భాషాబోయిన రాములు,నాయిని యాదిరెడ్డి, కొమ్ము ఎల్లయ్య,నాయిని పుల్లారెడ్డి, నార్కట్పల్లి మల్లయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి,వేముల భాగ్యమ్మ,వనం అండాలు,గంధమల్ల రజిత,ఎండి అలిస్త బేగం,ఎండి ఇసుబ్బి,గర్దాస్ లింగయ్య,రచ్చ రమేష,కూరెల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు,

## విబికే పై చర్య తీసుకోవాలని

# ప్రజావాణిలో ఫిర్యాదు






సెప్టెంబర్ 1 మన సాక్షి గొంతుక(ఎం)మండలంలోని కూరెళ్ళ గ్రామంలో శ్రీనిధి, సంఘ బంధం నుండి లోన్ తీసుకున్న సభ్యులు ఒక లక్ష కి 4000/-రూ నెల నెల వాయిదాలు విబికే కు చెల్లిస్తుండగా తను 2300/-రూ జమ చేసిందని మిగతా సొమ్ము తమ సొంత ప్రయోజనాలకు వాడుకుని మమ్మల్ని మోసం చేసిందని ఆమె పై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో పిర్యాదుచేసిన కూరెళ్ళ మహిళ సంఘాల సభ్యులు,

# హాలియా లో బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే భగత్ ఆధ్వర్యంలో ధర్నా



మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు హాలియా పట్టణంలో కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలిపారు.అనంతరం నోముల భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తున్నారని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఒకపక్క యూరియా కొరతతో రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతుంటే మరోపక్క కాళేశ్వరం కమిషన్ పేరుతో కెసిఆర్ ను ఇబ్బంది పెట్టాలనె దురుద్దేశంతో సిబిఐ కి అప్ప చెప్పడాన్ని తక్షణమే విరమించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



# మన రెస్టారెంట్ అధినేత నరసింహారెడ్డి అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డు క్రిస్టల్ వెంచర్ కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద సోమవారం పట్టణానికి చెందిన మన రెస్టారెంట్ అధినేత నర్సింహారెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్ లు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శివాజీ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాత నరసింహారెడ్డిని, పుర ప్రముఖులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ వినాయక చవితి 5వ రోజు భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని స్వామివారి దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ మంజుల, మాజీ ఎంపీపీ నర్సింలు, పార్సి బాలకృష్ణ, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## తాజ్ కృష్ణ హెూటల్లో ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కుందూరు జేవీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం హైదరాబాద్ నగరంలో తాజ్ కృష్ణ హెూటల్ నందు ఇండియా కూటమి బలపరిచినటువంటి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని తెలుగు వారందరూ సుదర్శన్ రెడ్డి కి అండగా నిలవాలి నీలం సంజీవరెడ్డి,వివి గిరి,పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు ఎన్టీ రామారావు నేతలు గతంలో జాతీయస్థాయిలో కీలకపాత్ర పోషించారు మళ్లీ అలాంటి అవకాశం మన తెలుగు వ్యక్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి అవకాశం వచ్చింది అందరూ ఆయనని బలపరచవలసిందిగా కోరుతూ మీ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి.



# చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంభద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగిన అండర్-17 వుడ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో మొదటి ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ పోటీలలో మొదటి స్థానంలో బంగారం పథకం విజయం సాధించిన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వాసవి జూనియర్,ఒకేషనల్ కళాశాల క్రీడాకారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి బంగారు పథకాలతో క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ చెడు వన్యాసాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్య సంస్థల చైర్మన్ మదారం రమేష్, సీనియర్ అధ్యాపకుడు సుధాకర్, సురేష్, తెలంగాణ వుడ్ బాల్ కో . ఆర్డినేటర్ రహమత్, రంగారెడ్డి వుడ్ బాల్ జిల్లాకి ప్రాతినిధ్యాం వహించిన క్రీడాకారులు ఆర్ కిరణ్, జె రాజేష్, ఏం మహేష్, బి చరణ్ రిజ్వాన్, ధ్రువ చరణ్, అబ్దుల్ రెహమాన్, చంద్ర శేఖర్, జావిద్, సమీర్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో గ్రామీణ త్రాగునీటి సమస్యలకు పరిష్కారం: ముస నరసింహ



మన సాక్షి గొంతుక,మహమ్మదాబాద్, (సెప్టెంబర్ 01,(ప్రతినిధి): మహమ్మదాబాద్ మండల పరిధిలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు చురుకుగా ముందుకు వస్తున్నారని మండల అధ్యక్షుడు ముస నరసింహ తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నంచర్ల గేట్ ఎక్స్ రోడ్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఒక బోరును వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నీటి కొరత సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ముస నరసింహ మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే అది పూర్తిగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దయ వల్లే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. "దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా, లేదా గ్రామాల్లోనైనా ఏ చిన్న అభివృద్ధి జరగాలన్నా, అది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతోంది," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి జన్మన్ యోజన వంటి పథకాల ద్వారా మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి పనులు అందుతున్నాయని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో బోర్లు వేసే పనులు చేపట్టినట్లు ముస నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.లఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల ఇంచార్జి కృష్ణ, జిల్లా కో-కన్వీనర్ తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాశి, పవన్, గిరిజన అధ్యక్షులు రమేష్, హరీష్, ఉప సర్పంచ్ రవి, మాజీ ఎంపీటీసీలు లోకేష్, సువర్ణ, విష్ణు, బూత్ అధ్యక్షులు మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా పదవి విరమణ సభ

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబరు 1గుడిపల్లి భాస్కర్ రెడ్డి పదవి విరమణ సభ మెదక్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపల్లి భాస్కర్ రెడ్డి దంపతులు పద్మ ను కుటుంబ సభ్యులు , తోటి ఉపాధ్యాయ , ఉపాధ్యాయురాలు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుడిపల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగి అన్నప్పుడు పదవి విరమణ తప్పదని అన్నారు. తన 30 సంవత్సరాల పదవి సమయములో చిన్న తప్పు జరగకుండా పై స్థాయి అధికారుల మన్నలను పొందడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు పై స్థాయి అధికారుల క్రింది స్థాయి అధికారుల సహకారంతో ఉపాధ్యాయునిగా కొనసాగినందుకు గర్విస్తున్నానని అన్నారు.



# ఉపరాష్ట్రపతిఅభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కలిసిన రామగుండం ఎమ్మెల్యే

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని.హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హెూటల్ జరిగిన కార్యక్రమంలో భాగంగా ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులుఎం ఎస్ రాజ్ ఠాకూర్ .

# వాహన చక్రాల కింద పడి బాలుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్: బంతి కోసం బాలుడు తండ్రి గూడ్స్ వాహనం అశోక లీ ల్యాండ్ చక్రాల కింద పడి మృతి చెందిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కళ్లెం నరేష్ 24 రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని లష్కర్ కూడా రోడ్డులో ఉంటూ గూడ్స్ వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం లష్కర్ కూడా రోడ్డులో ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా నరేష్ గూడ్స్ వాహనాన్ని రివర్స్ చేస్తుండగా అతని కుమారుడు కళ్లెం రోహిత్ 13 నెలలు బంతితో ఆడుతున్నప్పుడు ఆకస్మాత్తుగా గూడ్స్ వెనుక వైపు కింద పడి తలకు తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# వినాయకుని నిమజ్జనం కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 1గణపయ్య నిమజ్జనం కోసం చేగుంట ప్రభుత్వ అధికారులు నిమజ్జనం కోసం ఊర చెరువు స్థలాన్ని పరిశీలించారు, ఎమ్మార్వో శ్రీకాంత్, వారు మాట్లాడుతూ, చేగుంట పట్టణంలో, గణపయ్య నిమజ్జనం ప్రారంభం కానున్న సందర్భంగా ఊర చెరువు దగ్గర భక్తులు, జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు, లఈ కార్యక్రమంలో మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నవీన్,ఆర్ ఐ జై భరత్ రెడ్డి, సంతోష్ కుమార్, సర్వేర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది లింగం, రెవెన్యూ సిబ్బంది,



# పది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ అందజేత

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ వాస్తవ్యులు పాశం అంజిరెడ్డి కుమారుడు గ్రామ జిల్లా ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అయిన పాశం తిరుపతి రెడ్డి ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయిలో దుబాయ్ లో ఉన్నతోద్యోగం చేస్తున్న వీరు చదువుకున్న పాఠశాలకు తన వంతు సాయంగా ప్రస్తుత 10వ తరగతి విద్యార్థులకు 50 స్కూల్ బ్యాగులు అందజేసిఉదారత చాటారు.అదే విధంగా విద్యార్థుల భవిష్యత్తును గూర్చి సుధీర్ఘ ప్రసంగం చేస్తూ మంచి మార్గంలో పయనించాలని విద్యార్థులకు సూచించారు.మరియు పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకారంతో పాటు సుమారు 50 వేల రూపాయల జిరాక్స్ మిషన్ అందిస్తామని అన్నారు.వారికి గ్రామ పూర్వ విద్యార్థుల పక్షాన మరియు పెంబర్తి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సురమోని బ్రదర్స్ పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని మంచాల రోడ్డులో స్కై బ్లూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద ఐదవ రోజు ఇబ్రహీంపట్నంలోని ప్రగతి నగర్ కాలనీకి చెందిన సురమోని బ్రదర్స్ దంపతుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా గణపతి పూజలు జరిపించారు. అనంతరం వందలాది భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా టీవీ 5 సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజె 143 జర్నలిస్టు సంఘం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ భక్తితో పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, అదేవిధంగా గత పాతిక సంవత్సరాలుగా ఎంతో నిష్టగా భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రోత్సవాలు నిర్వహిస్తూ ఇబ్రహీంపట్నంలోనే ఒక ఆదర్శంగా నిలిచిన స్కై బ్లు యూత్ అసోసియేషన్ సేవలు మరువలేనని, ఈ ఏడాది కూడా ఎంతో ఆకర్షణీయంగా అలంకరణలు గావించి, అచ్చం నిజమైన దేవాలయ గాలిగోపురం వలె బంగారు వర్ణంలో అద్భుతమైన గోపురం నిర్మించి చూపర్లను ఇట్టే ఆకర్షించే విధంగా మండప నిర్మాణాలు చేపట్టారని, నిత్యం భజనలతో , భక్తి రస కార్యక్రమాలతో నిర్వాహకులు సేవలు చేస్తున్నారని కొనియాడారు.

# ఆరు నెలలూ గా జీతాలు ఇవ్వడం లేదు

## మోడల్ స్కూల్ అవుట్సోర్సింగ్ సిబ్బంది కలెక్టర్ కు వినతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, పిడి, కంప్యూటర్ ఆపరేటర్స్ నైట్ వాచ్మెన్ అటెండర్స్ చిరు ఉద్యోగులుగా పని చేస్తున్నటువంటి వారికి గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో జీవనోపాధి ఇబ్బందికరంగా ఉందని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ధరలు పెరిగి ఇల్లు గడపాలంటే చాలా సమస్యలు ఉన్నాయి.ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు వారి జీవనోపాధి చాలా ప్రశ్నార్థంగా మారిందని వెంటనే ప్రభుత్వం దయ తలచి వారికి రావాల్సిన జీతభత్యాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరంపై కుట్ర...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే అవుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని,బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని, ఇది కేసీఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదని,సీబీఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని, నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని,దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని,ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ,బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, ఏ ఏజెన్సీకి ఇచ్చినా, భయపడేది లేదని,కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని,బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్తేమీ కాదని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన, త్యాగాలైనా చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ,ఈదులకంటి ప్రతాపరెడ్డి, కృష్ణంరాజు, దూడల కనకయ్య గౌడ్, సిద్ధిరాం రెడ్డి, మూసిని రాజు, శివకుమార్ గౌడ్, ఉమ్మెత్తుల మల్లారెడ్డి, కొప్పరపు సిద్ధారెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, గంధమల నరేందర్, హరి ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సేవే లక్ష్యంగా ఆర్థిక సహాయం అందిస్తూ ముందుంటున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ మరో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మార్త వెంకటమ్మ కుటుంబాని పరామర్శించి ,మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేయడం జరిగింది .వీరి వెంట బుడిగ రామచంద్రం, నీల పాపయ్య ,రేణిగుంట సత్యనారాయణ, దత్రపులాజర్, అనిల్ కుమార్ ,మార్త రమేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు

# రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: నర్మేట్ట మండలం వెల్దండ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాక్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో దాదాపు 9 సంవత్సరాల నుండి మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్నారు.నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం రోజు గణపతి ఆలయం వద్ద కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు.అదే విదంగా మంగళవారం రోజు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.నవరాత్రులు పూజలు నిర్వహించి గ్రామంలో ఉన్నటువంటి స్థానిక చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం గణపతి మండపం ముందు శివలింగాన్ని ఏర్పాటుచేసి నీటి జల ద్వారా శివుడి పై పడే విధంగా అలంకరించడం జరుగుతుంది.ఈ కుంకుమ అర్చనకార్యక్రమంలోవిజయ,కళావతి,సరూప,కవిత,సంధ్య,విద్య,అఖిల,స ంమలత,అనూష,కలవతి,మహిళలు, భక్తులు,యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జాతీయ తెలుగు తేజం అవార్డు-తెలుగు భాషా సేవా పురస్కారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఆగస్టు 31 ఆదివారం రోజున పల్నాడు జిల్లా నరసారావు పేట పట్టణంలో తెలుగు భాషా దినోత్సవం- తెలుగు తేజం పురస్కార మహోత్సవం,వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషకు - తెలుగు సాహిత్యానికి కవులు,కళాకారులు,రచయితలు చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు తేజం అవార్డు - తెలుగు భాష సేవా పురస్కారాలను అందించి కవులను ఘనంగా సత్కరించారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి,కళాకారుడు పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు శ్రీశ్రీ కళా వేదిక వారి నుండి ఆహ్వానం రాగా భుజే%శీ%ధర్ తెలుగు తేజం అవార్డు,తెలుగు భాష సేవా పురస్కారాల సాహిత్య కార్యక్రమానికి హాజరుకాగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ సీఈ ఓ కత్తిమండ ప్రతాప్,ప్రధాన కార్యదర్శి పార్ధసారథి,శ్రీమతి ఈశ్వరీ భూషణం,జాతీయ కన్వీనర్ శ్రీమతి శాంతాబాయి,ఏపీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ కోటేశ్వరరావు,నరసారావు పేట స్థానిక శాసనసభ్యులు చదలవాడ రవీంద్రబాబు,తదితర పెద్దల చేతుల మీదుగా భుజేందర్ తెలుగు తేజం అవార్డు, తెలుగు బాషా సేవా పురస్కారం ను అందుకున్నారు.గజమాల, తలపాగాతొ సన్మానించారు.తెలుగు బాషకు,తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు పురస్కారం అందించినందుకు శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు బుజెందర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.జనగామ జిల్లా కవులు,కళాకారులు, రచయితలు బమ్మెర గ్రామ ప్రజలు సాహితీ అభిమానులు బుజంధర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నిరుపేదల రేషన్ కార్డుల కల ప్రజాపాలనలో సాకారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నిరుపేదలకు రేషన్ కార్డుల కల సాకారం అయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డు పొందిన లబ్దిదారులకు సోమవారం నుండి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆరుట్ల లోని రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని నిరుపేదలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిందని నేటి నుండి వారికి బియ్యం పంపిణీ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్ ,కంబాలపల్లి బుగ్గరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ,మార సురేష్, అంతటి రాజు గౌడ్, ప్రజాసంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్, దంటు మధుసూదన్ రెడ్డి, తలారి కృష్ణ, పొలమోని అనిల్, రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ ,తవిటి యాదగిరి, మద్దెల గోపాల్, దాసరమోని మారయ్య, రాఘవేందర్ ,ఎండి రఫీక్, దండ వెంకటేష్ ,మద్దెల గోపాల్ ,ఎండి జావీద్ ,నూకం శివ తదితరులు పాల్గొన్నారు.



# నంచర్లలో అన్నదాన కార్యక్రమం

నిర్వహించిన మాజీ సర్పంచ్: కేఎం. అనసూయ నారాయణ



మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్,( సెప్టెంబర్ 01, ప్రతినిధి):మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో సోమవారం సాయంత్రం జుమ్మా మజీద్ సమీపంలోని బాపూజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద భక్తిపూర్వకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ కెఎం అనసూయ నారాయణ ఏర్పాటు చేశారు.ముందుగా శ్రీ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి గ్రామపంచాయతీ సీనియర్ వార్డు మెంబర్ జే. వీరాజీ, మాజీ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, మాజీ జాగృతి యువజన సంఘం అధ్యక్షుడు డి. వెంకటేష్, గ్రామ పెద్దలు రామచంద్రయ్య, బి. రాజు , యువజన సంఘాల నాయకులు, ఎం. నరేష్, ఎం. శ్రీనివాస్ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం సామరస్యంతో కొనసాగడం ప్రత్యేకతగా మారింది.

## మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న

# డీసీపీ రాజమహేంద్ర నాయక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద సోమవారం మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ హాజరయ్యారు.శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో అన్నదాతలు పోకల నర్సింహులు బాల లక్ష్మి వారి కుమారుడు వినయ్ కుమార్ కల్పన.ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది.గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు.శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డీసీపీ ని శాలువాతో సత్కరించారు.గుదినేని త్రియంబకేష్,ఆకుల నరేష్,చేల్లోజు నవీన్ కుమార్,దుబాయ్ శీను,గట్టు దామోదర్,గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్,శివ కుమార్. లింగమూర్తి,సంతోష్,శంకర్ ప్రసాద్,బాబురావు, సత్తయ్య,గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్,బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం





మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:పాల్వాయి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన పెద్దలు, మహిళలు, యువతలు సమష్టిగా సేవా కార్యక్రమంలో భాగస్వాములై ఏకతా భావాన్ని చాటారు.నిర్వాహకులు ముందస్తుగా చేసిన ఏర్పాట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.హాజరైన ప్రజలు నిర్వాహకుల కృషిని అభినందించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి భక్తి భావంతో స్వామివారి నామస్మరణ చేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## డి ఎం అండ్ హెచ్ ఓ రిటర్మెంట్ వేడుకలలో పాల్గొన్న

# రామ రాజేష్ ఖన్నా



మన సాక్షి/వరంగల్/ప్రతినిది(సంగి నాగేందర్):మంచిర్యాల జిల్లా లో ఐ లైఫ్ కన్వెన్షన్ హాల్లో మంచిర్యాల జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. హరీష్ రాజ్ ఉద్యోగ పదవి విరమణ రిటైర్మెంట్ ఫంక్షన్ కీ హాజరైన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్.హరీష్ రాజ్ వారి సేవలు చాల విలువైనవి అని కొనియాడారు.డాక్టర్.హరీశ్ రాజ్ -పద్మ దంపతులకు ఘనంగా శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి,విశ్రాంత జీవితం సంతోషంగా గడవాలని ఆశించారు.ఇట్టి ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ నాయక్, మంచిర్యాల జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం డి పి ఎం యు సెక్షన్ ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## 24 గంటల్లోనే కేసును ఛేదించిన

# ధర్మపురి పోలీసులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 1 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరి సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూపిర్యాదిదారు అయిన కోలేటి మల్లికార్జున్ తండ్రి విశ్వనాథం, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: వైశ్య, ధర్మపురి అను అతడు తేది: 30.08.2025 రోజున ఎప్పటిలాగే ఉదయం సుమారు 10.00 గంలకు, తన ఇంటికి తాళం వేసి బట్టల షాపుకు వెళ్ళి. ఆదే రోజున తిరిగి రాత్రి అందాద 7.00 గంటల సమయంలో ఇంటికి వెళ్ళి చూడగా,ఇంటి తలుపుల తాళం పగులగొట్టి, బీరువాలో వున్నా 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచుకుపోయినారని పోలీస్ స్టేషన్ ధర్మపురి యందు పిర్యాదు చేయగా, ధర్మపురి ఎస్.ఐ, పి. ఉదయ్ కుమార్,కేసు నమోదు చేయగా,ధర్మపురి సి.ఐ ఎ.రాంనర్సింహ రెడ్డి, విచారణ చేపట్టినారు. అశోక్ కుమార్ ఐపీఎస్,జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్ సూచనలతో రెండు బృందాలుగా ఏర్పడి, సి సి టీవీ ల ఆదారంగా కోలేటి మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసినది ఇద్దరు మైనర్లు(సొంత అన్నతమ్ములు)గా గుర్తించి, ఈ రోజున అనగా తేది: 01.09.2025 రోజున ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో, ఆ ఇద్దరు మైనర్లును వారి ఇంటివద్ద అదుపులోకి తీసుకొని, వారి నుంచి మొత్తం బరువు 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) వాటి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు 22-లక్షలు గల బంగారు ఆభరణాలను ఇద్దరి పంచుల సమక్షంలో స్వాదీన పరుచుకొని, ఇద్దరు మైనర్లును గౌరవ జూవేనీలే జస్టిస్ బోర్డు, జగిత్యాల యందు హాజరు పరచర్.